# మహిళలు కోటేశ్వరులుగా మారాలి



- మహిళలు నైపుణం పెంపోదించుకోవాలి
- వేల కిలోమీటర్ల ప్రయాణం ఒక్క అడుగుతోనే ప్రారంభం
- త్వరలో మహిళలకి పెట్రోల్ బంక్ లు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 27 జూన్ 2025 పేజీలు : 10




## స్థానిక ఎన్నికలకోసం ఆశవాహులు

# హడావుడి



### ఎన్నికల కోసం ఎత్తుకు పైఎత్తులు వేస్తున్న గల్లీ లీడర్స్

### కొందరి లోకల్ లీడర్స్ తో అధికార పార్టీకి తలనొప్పి?

చింతపల్లి జూన్ 25 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. స్థానిక సమరం కోసం నోటిఫికేషన్స్ రాకకోసం గ్రామాల్లో ఆశవాహులు ఎదురు చూస్తున్నారు.అయితే గత ఏడాది జనవరి 31న తేదీతో పంచాయతీల సర్పంచ్ లా పదవికాలం ముగిసి 19 నెలలు గడుస్తున్న ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడింది.దీంతో స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాల్లో పనులు కొనసాగిస్తున్న అభివృద్ధి మాత్రం కుంటుబడ్డాయి.దీంతో గ్రామాల్లో స్థానిక ఎన్నికలలో నిలబడడం కోసం కొందరు ప్రజల మెప్పుకోసం తోచినట్టుగా అభివృద్ధిలకు శ్రీకారం చూడుతున్నారు.ముఖ్యంగా ప్రధాన పార్టీలో గల్లీకో లీడర్ ముందుకోస్తున్నాడు.ఇటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అటు బిఆర్ఎస్ నాయకులతో పాటు వామపక్ష లీడర్లు కూడా మేమున్నామంటూ గ్రామల్లో జోరుకు ప్రచారం చేసుకుంటున్నారు. చింతపల్లి మండలంలోని మొత్తం 34 గ్రామ పంచాయతీలకు 15 నుండి 20 పంచాయతీలో మాత్రమే రిజర్వేషన్లు మారనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.మిగతా గ్రామపంచాయతీలో ఒకే క్యాటగిరికి సంబందించిన కులాలు ఉండటంతో ఎలాంటి మార్పు ఉండదని ఆయా గ్రామాల లీడర్లు బల్లగొట్టి చెపుతున్నారు.అయితే అసెంబ్లీ ఎన్నికల కంటే స్టానికి ఎన్నికలే రసవత్తరంగా జరుగుతాయానీ ప్రచారం జరుగుతుంది.ఇప్పటికే కొందరు లీడర్లు లోలోపల ఓటర్లను మభ్యపెడుతూ వాళ్లకు అవసరమైన చిన్నచితక పనులు చేసిపెడుతూ ఆకట్టుకుంటున్నారు.అయితే రిజర్వేషన్లు ఎటు తెలకపోవడంతో అయోమయంలో పడ్డారు.కొంతమంది లీడర్లు మాత్రం ఏకభిప్రాయంతో ఉన్నారు.పోటీలో పార్టీలు సహకరించక పోయిన అనుకునే విదంగా టికెట్ ఇవ్వకపోతే పార్టీలు మారుతామని లేదా పార్టీలకు సంబంధం లేకుండా ఇండిపెండెంట్ గా పోటీ చేస్తామని హెచ్చరిస్తున్నారు.

స్టానికి ఎన్నికలపై ఫోకస్ రోజుకో గ్రామపంచాయతీపై ప్రజాజ్యోతి లో ప్రత్యేక కథనం.

# అధికారుల సంతకాలు ఫోర్జరీ..



సంస్థాన్ నారాయణపురం మండలంలో అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి డబ్బులు దండుకునే దందా జోరుగా సాగుతున్నది. కల్యాణ లక్ష్మి, డెత్, బర్త్ సర్టిఫికెట్ వంటి పలు సర్టిఫికెట్ల దందా జోరుగా సాగుతున్నది.

- సంస్థాన్ నారాయణపురం మండలంలో మీసేవ, నెట్ సెంటర్ నిర్వాహకుల దందా
- మెడికల్ ఆఫీసర్ ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన ఫోర్జరీ దందా
- తాసిల్దార్ ఆఫీసులో విచారణ చేపట్టిన ఆర్డీవో శేఖర్ రెడ్డి
- ఆర్డీవో విచారణలో అధికారుల సంతకాలు ఫోర్జరీ జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణ
- పోలీసులకు ఫిర్యాదు చేస్తాం పూర్తి విచారణ చేయిస్తా – ఆర్డీవో

# నిధులు రాక నిండా మునిగాం

- పనులు పూర్తిచేసిన విడుదల కానీ నిధులు
- అధికారుల మాట విన్నాం అప్పుల బారిన పడ్డాం
- చేసిన ఎంబీలకు ఫండ్స్ రావు పూర్తియిన పనులకు ఎంబీలు చేయరు
- కాళ్లు అరిగేలా తిరిగినా కనికరం చూపించడం లేదు
- ఉన్నత అధికారుల ఆదేశాలను బేఖాతరు
- మా నిధులు మాకివ్వండి ఓ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఆవేదన



# మత్తుతో జీవితం చిత్తు








**హాలియా,జూన్26(ప్రజా జ్యోతి) :** మాదక ద్రవ్యాలతో జీవితం చిత్తవుతుందని వీటికి దూరంగా ఉండాలని హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవి రెడ్డి సతీష్ రెడ్డి ఎస్ ఐ సాయి ప్రశాంత్ లు అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని గురువారం హాలియా పట్టణంలో ప్రభుత్వ వివిధ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల అవగాహన ర్యాలీ నిర్వహించారు.పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని మత్తు పదార్థాలకు బానిసై జీవితం నాశనం చేసుకోవద్దని చెప్పారు.డ్రగ్స్ కు దూరంగా ఉంటేనే జీవితాలు ఉన్నతమైన స్థానాన్ని దక్కించుకుంటారని లేకపోతే జీవితాలను అందాకారంలోకి నెట్టి వేయబడతాయని అన్నారు.డ్రగ్స్ వినియోగించే వారి గురించి విద్యార్థులకు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రాజా రమేష్ యాదవ్, ఎక్సైజ్ సిఐ కల్పన,మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి , డాక్టర్ రామకృష్ణ, ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టే బోయిన అనిల్ కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వర్ర వెంకటరెడ్డి, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్ పోలీస్ సిబ్బంది శ్రవణ్ కుమార్, హాఫీస్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తు బాగుండాలంటే మాదకద్రవ్యాల దూరంగా ఉండాలి

తహశీల్దార్ కృష్ణయ్య

నిడమనూరులో మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవ ర్యాలీ

కరోనా తర్వాత పెరిగిన డ్రగ్స్ వాడకం

స్టూడెంట్స్ డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్న


పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలు



నిడమనూరు, జూన్ 26(ప్రజాజ్యోతి):యువత భవిష్యత్తు బాగుండాలంటే మాదకద్రవ్యాల దూరంగా ఉండాలని నిడమానూరు తహశీల్దార్ కృష్ణయ్య, ఎస్ఐ సురేష్ లు సూచించారు. గురువారం నిడమానూరు మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా గురువారం ప్రధాన రహదారిలో ర్యాలీని నిర్వహించారు. అనంతరం నిడమానూరు తహశీల్దార్ కృష్ణయ్య , నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం మాట్లాడుతూ కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందని, స్టూడెంట్స్ డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని, తెలంగాణలో డ్రగ్స్ అన్నదే ఉండరాదని, విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాట్లు తెలిపారు. డ్రగ్స్ వాడే వారిని తరిమి కొట్టాలని, విద్యార్థులకు లైఫ్ టర్నింగ్ టైం అని, 20 ఏండ్ల వరకు చదువు, స్పోర్ట్స్, యోగ పై దృష్టిపెట్టాలని కోరారు. విద్యార్థులు, యువత సెల్ ఫోన్ కు దూరంగా ఉందాలని, అవసరమైతేనే వాడాలని, చదువుపైనే దృష్టి పెట్టాలని చదివి పోటీ పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు పొందాలన్నారు భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, యువత మాదకద్రవ్యాల కు దూరంగా ఉండాలన్నారు. యువత ఒక్కసారి డ్రగ్స్ తీసుకుంటే బానిసలు అవుతారని, అందువల్ల తీసుకోవద్దని, డ్రగ్స్ పై చేస్తున్న యుద్ధంలో అందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం అందితే డయల్ 100 కు ఫోన్ చేయాలని ,డ్రగ్స్ వల్ల కుటుంబాలే నాశనం అవుతాయని అన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలోఅందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ వాడడం చట్టరీత్య నేరమని, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దనికోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంగి శివమారయ్య, విజయ్ కుమార్, కొండా శ్రీనివాస్ రెడ్డి, నిడమానూరు ఎస్ఐ సురేష్, ఎంఈవో లావూరి వెంకన్న నాయక్,ఆర్ ఐ సందీప్, సైదులు, రెవిన్యూ సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## పేదల సొంతింటి కల సాకారం చేస్తాం

: నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం




**నిడమనూరు, జూన్ 26(ప్రజాజ్యోతి):** పేదల సొంతింటి కల సాకారం చేస్తామని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందురు జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని గురువారం నిడమనూరు మండలం శాఖాపురం, ముకుందాపురం గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమం నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎడవెల్లి వల్లభ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంగి శివ మారయ్య ,కొండ శ్రీనివాస్ రెడ్డి ,చేకూరి వంశీ ,మంజుల శ్రీనివాస్,గ్రామ శాఖా అధ్యక్షులు మోసాల శ్రీను , ఇందిరమ్మ కమిటీ సభ్యులు గంట భాగ్యలక్ష్మి ,పోలేపల్లి మల్లేశ్వరి ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జేర్రిపోతుల దేవయ్య , గనిపల్లి చిన్ని, పోలేపల్లి ఇస్సాక్, పోలేపల్లి శ్రీను, ఊట్కూరి వెంకయ్య, గ్రామ పార్టీ గజ్జి మధు, సలీకంటి సత్యం, మందారి శివ,గ్రామ పంచాయితీ సెక్రటరీ అశోక్ , పంచాయితీసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ జూన్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా** నకిరేకల్ నియోజకవర్గం, నార్కట్పల్లి, బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం రిజర్వాయర్‌ను గురువారం ఆకస్మికంగా పరిశీలించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిగిలిన 1800 ఎకరాల భూసేకరణను త్వరితగతిన పూర్తి చేస్తే లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లింపులో జాప్యం చేయొద్దని రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్‌కు స్పష్టమైన సూచనలు చేశారు. రెండు పంపులను ప్రారంభించి బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్‌లోకి నీటి ప్రవాహం, పంటల సాగు, చెరువుల నింపుదల ద్వారా భూగర్భ జలాల మెరుగుదలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సందర్శనలో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్, ఉదయ సముద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ట్రిపుల్ ఐటీలో సీటు

**కొట్టయంలో జాయినింగ్ కు ఆర్థిక ఇబ్బందులు..**
**దాతలు సహకరిస్తే కోర్సు పూర్తి కి అవకాశం**



**మిర్యాలగూడ, జూన్ 26,( ప్రజాజ్యోతి ):** పేద విద్యార్థికి అత్యున్న తమైన ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చింది. ఆర్థిక పరిస్థితిసహాకరించకపోవడంతో కోర్సు పూర్తికిఅనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నాడు. వివరాలు ఇలా వున్నాయి. మిర్యాలగూడ పట్టణానికి చెందిన కుర్ర శివ,వరలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు.పెద్ద కుమారుడు ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతుండగా, రెండవ కుమారుడు కుర్రఅభిరామ్ ఇంటర్ పూర్తి చేశారు. కాగా ఇటీవల విడుదలైన జాతీయ స్థాయి మెయిన్స్ పరీక్షలో అభిరామ్ 82శాతం పర్సెంటేజీ తో కేరళ రాష్ట్రం కొట్టాయంలో ట్రిపుల్ ఐటీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ సీటు సాధించారు. ఒకటి నుండి 7వ తరగతి వరకు అభ్యస్ స్కూల్ చదవగా,8నుండి 10వరకు బకాల్వాడ ఉన్నత పాఠశాలలో చదివారు. ఇంటర్ లో 75శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించగా జాతీయ స్థాయి మెయిన్స్ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీటు సాధించారు. కాగా ఆర్థిక పరిస్థితిసహకరించక కోర్సు పూర్తికి ప్రతి ఏడాది 1.70 లక్షలు ఫీజులు చెల్లించాలని పేర్కొనడంతో సతమతమౌతున్నారు. నాలుగేళ్ల కోర్సుకు 6లక్షల రూపాయలకు పైగా ఖర్చు అవుతుండగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సు కావడంతో ల్యాప్ ట్యాప్ కావాల్సివుంటుందని, విద్యార్థి కుర్ర అభిరామ్ తెలిపారు. దాతలు సహకరిస్తే భవిష్యత్ లో కంప్యూటర్ ఇంజనీర్ అయి పేద ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలుఅందజేస్తానని చెప్పారు.సహాయం చేసే దాతలు ౦91 79952 59310 ఫోన్ నంబర్ కు సంప్రదించాలని కోరారు.

# ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టాలంటూ ఎంఇఓ కార్యాలయం ముట్టడి



**మిర్యాలగూడ, జూన్ 26,( ప్రజాజ్యోతి ):**మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేటు పాఠశాలలలో ఫీజుల దోపిడీ అరికట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎంఈఓ కార్యాలయం. ముట్టడించారు.ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ లు మాట్లాడుతూమిర్యాలగూడలో ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టడం లో విద్యాశాఖ పూర్తిగా నిర్లక్ష్యం వహించడం వలన పేద విద్యార్థుల తల్లిదండ్రు లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. విద్యార్థులే లక్ష్యంగా విద్యా వ్యాపారాన్నికొనసాగిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజ మాన్యాలు విద్యార్థుల నుండి స్కూల్ ఫీజు లే కాక బుక్స్, యూనిఫామ్స్, టై ,బెల్ట్ ల పేరిట లక్షల రూపాయల్లో ఫీజులు దండుకుంటున్నారన్నారు. కొన్ని ప్రైవేటు బుక్ స్టాల్ అని అడ్డాగా చేసుకొని పుస్తకాలపేరిట వ్యాపారం కొనసాగిస్తున్న కూడా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ప్రతి పాఠశాల లో ఫీజుల పట్టిక నిర్వహించాలని,గవర్నింగ్ బాడీ లేకుండా ఫీజులు పెంచే అధికారం ఈ ప్రైవేట్ యాజమాన్యానికి లేదన్నారు.అయినా ఇష్టానుసారంగా ఫీజులు నిర్ణయించుకొని పాఠశాల అడ్డగా చేసుకొని వారు ఫీజుల దోపిడీ చేస్తున్నా కూడా ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు,కానీ ప్రజా ప్రతినిధులు కానీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. విద్యాశాఖ నిర్లయాన్ని గాలికి వదిలేసి వాళ్ళ ఇష్టానుసారంగా. పాఠశాలలు నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, నరేష్,శంబయ్య,ఉపేందర్, రమేష్, ఉదయ్ తదితరు లు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి**
**కోదాడ నియోజకవర్గ పరిశీలకులు నాతాల రామిరెడ్డి**



**కోదాడ టౌన్, జూన్ 26 (ప్రజా జ్యోతి):** తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తెదేపా కోదాడ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర నాయకులు నాతాల రామిరెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు ఆధ్వర్యంలో బయ్యా నారాయణ అధ్యక్షతన నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కోదాడ నియోజకవర్గంలో తెదేపా బలంగా ఉందని తెలంగాణలో రానున్న ఎన్నికల్లో టిడిపికే భవిష్యత్తు ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసే విధంగా శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కార్యకర్తల అభిప్రాయాల మేరకు పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా వట్టికూటి సైదయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా ముంద్ర రవికుమార్, చల్లా బాబు, సహాయ కార్యదర్శిగా సంపేట బాలకృష్ణ, కార్యదర్శిగా గద్దే వెంకటేశ్వరరావు లను ఎన్నుకున్నారు.బయ్యా నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు, , కొల్లు నరసయ్య, గురవయ్య, శోభన్, చాపల శ్రీను, కోడె వాసు, నాగేశ్వరరావు, కోల్లు సత్యనారాయణ, కోదాటి గురవయ్య, సజ్జ రామ్మోహన్ రావు, చావా హరినాథ్, నెల్లూరు వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, ధామస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం లో విద్యార్థులు భాగస్వాములు కావాలి




**దామరచర్ల, జూన్ 26,( ప్రజాజ్యోతి ):** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణములో విద్యార్థులు భాగస్వాములు కావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి అలివేలు మంగమ్మ,వాడపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డిలు పేర్కొన్నారు. డ్రగ్ వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా గురువారం వాడపల్లి దామరచర్ల పాఠశాలలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. 1500 మంది విద్యార్థు లతో డ్రగ్స్ వినియోగం చేయబోమంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే చెడు వ్యసనాలకు దూరంగా మంచి అలవాట్ల ను అలవర్చుకొనిఉపాధ్యా యులు సూచించిన అంశా లను ఆచరించి,మంచి పౌరులుగా ఎదిగి సమాజా నికి ఉపయోగపడాలని కోరారు.చెడు స్నేహం వలన మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలు బుగ్గిపాలుచేసుకోకూడదని, తల్లిదండ్రులు గురువులు నేర్పేనైతిక విలువలను పాటించి సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మానవహారం నిర్వహించి డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్ ప్రధానోపాధ్యా యులు బండా వెంకటరెడ్డి,ఏ ఎస్ ఐ జోజి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఠాగూర్ సురేంద్ర సింగ్, ప్రత్యేక అధికారిని అరుణ, ఏపియం దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణ సమాజం ఏర్పాటులో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలి.

**తహసిల్దార్ సరిత.**
**మన జీవితం మన చేతుల్లోనే ఎంపీడీవో హరి సింగ్.**
**డ్రగ్స్ మహమ్మారి మత్తు లో పడి జీవితంలో నాశనం చేసుకోవద్దు**
**యస్.ఐ. జి .అజయ్ కుమార్....**



**నడిగూడెం, జూన్ 26 ,ప్రజా జ్యోతి:** డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థులు తల్లిదండ్రులు విద్యావంతులు ప్రజలు ప్రతి ఒక్కరు ప్రధాన భూమిక పోషించాలని నడిగూడెం మండల తాహసిల్దార్ సరిత అన్నారు గురువారం మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ నివారణకై ప్రభుత్వం చేపట్టిన నిర్వహించిన విద్యార్థుల ర్యాలీలో పాల్గొని ఆమె మాట్లాడారు .ఎంపీడీవో హరి సింగ్ మాట్లాడుతూ మన జీవితం మన చేతుల్లో ఉందని విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణ మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు ఎస్ఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ జాగ్రత్త వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఏవో దేవప్రసాద్, ఏపీవో రవి చందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉపాధ్యాయులు మీరాజుద్దీన్, మౌలానా అహ్మద్, కత్తి వెంకటేశ్వర్లు, పల్లె దవఖాన వైద్యుడు హరినాథ్ యూత్ నాయకుడు వేపూరి సుధీర్, పోలీసు సిబ్బంది అంగన్వాడి టీచర్లు విద్యార్థులు ఉన్నారు.

# అందరి భాగస్వామ్యంతోనే అభివృద్ధి





**అన్ని రకాల రుణాలు మంజూరు చేసి అభివృద్ధిలో ముందుండాలి**

**ఆదర్శంగా నిలుస్తున్న కోదాడ వ్యవసాయ సహకార సంఘం**

**కోదాడ సహకార సంఘాన్ని సందర్శించిన టెస్కాబ్ అధికారులు**

**కోదాడ టౌన్,జూన్ 26 (ప్రజా జ్యోతి):** వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు వాణిజ్య బ్యాంకులకు దీటుగా అన్ని రకాల రుణాలు మంజూరు చేసి సహకార సంఘాలు అభివృద్ధిలో ముందుండాలని టెస్కాబ్ అధికారులు విజయ శంకర్, సంపత్ కుమార్ లు తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలుస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని శిక్షణలో భాగంగా ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న పిఏసిఎస్ ఉద్యోగులతో కలిసి సందర్శించారు. అనంతరం చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వ్యవసాయ రుణాలు మాత్రమే కాకుండా ఎంఎస్ఏంఇ పారిశ్రామిక, గృహభివృద్ధి, వర్తకులకు అప్పులు, క్యాష్ క్రెడిట్ లు, విద్య రుణాలు, వ్యవసాయేతర అప్పులు, మల్టీపర్పస్ రుణాలు బ్యాంకు ద్వారా మంజూరు చేస్తే సంఘాలు అభివృద్ధి బాటలో నడుస్తాయని తెలిపారు. రైతులు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది అందరి సమిష్టి కృషితోనే సంఘాలు అభివృద్ధి బాటలో నడుస్తాయన్నారు. అనంతరం కోదాడ సంఘం నిర్మించిన గోదాములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కొండా సైదయ్య, చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, ఏజిఎం పి వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్, ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ, సొసైటీ డైరెక్టర్లు గుండా పునేని ప్రభాకర్ రావు, పార్వతి, సీఈఓ మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భోజనం ఎలా ఉంది..?

## వెంపటి ప్రాథమిక పాఠశాలలో తహసిల్దార్ ఆకస్మిక తనిఖీలు

**నాణ్యమైన విద్యతోపాటు మంచి పోషకాహారం అందించాలి...తాహసిల్దార్ దయానందం**

**ఈ విద్యా సంవత్సరం అత్యధిక అడ్మిషన్లు రావడం సంతోషకరం**



**తుంగతుర్తి జూన్ 26 (ప్రజా జ్యోతి):** 'మధ్యాహ్న భోజనం సక్రమంగా చేస్తున్నారా? రుచిగా ఉందా'? అంటూ తహసిల్దార్ దయానందం విద్యార్థులను ప్రశ్నించారు. మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలను ఆయన గురువారం తనిఖీ చేశారు. ఆ సమయంలో విద్యార్థులు ఆరుబయట భోజనం చేస్తుండగా తాసిల్దార్ వారి వద్దకు వెళ్లి భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ప్రతి రోజూ భోజనం వడ్డిస్తున్నారా లేదా అని విద్యార్థులను ప్రశ్నించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు సక్రమంగా వస్తున్నారా లేదా అన్న విషయాలపై కూడా ఆరా తీశారు. ఈ మేరకు పాఠశాల పరిసరాల తోపాటు తరగతి గదులను కలియతిరిగి, పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు . విద్యార్థులకు అనంతరం తహసిల్దార్ దయానందం మాట్లాడుతూ...విద్యార్థులకు నాణ్యమైన విద్యుత్ తో పాటు మంచి పోషకాహారం అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా వంట గది నీ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కూరగాయలు, పప్పులను పురుగులు లేకుండా చూసి వంట చేయాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను చూసి మండలంలో అత్యధిక విద్యార్థులు ఉన్న పాఠశాల ఇదేనా అని అడిగి తెలుసుకుని ఉపాధ్యాయులను అభినందించారు. ఈ పాఠశాలలో 205 మంది విద్యార్థులు ఉండటం ఆనందదాయకం అన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తలూరి వెంకట్రామ నర్సమ్మ, ఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సద్దల చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దాలి

రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 26(ప్రజాజ్యోతి):** సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పాదనలు రూపొందించాలని రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సద్దల చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సద్దల చెరువు ప్రధాన ప్రవేశం వద్ద బతుకమ్మ ఘాట్,బోటింగ్,పిల్లలకి ఆడుకునేందుకు సామాగ్రి,అలాగే జాతీయ రహదారి వద్ద ఉన్న 5 ఎకరాల స్థలంలో ప్రజలకు వినోదం కల్గించేలా పార్క్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు ఏర్పాటు చేయాలనీ అధికారులకి సూచించారు. సద్దలచెరువు బండ్ పై మొక్కలకు పోషణ లేకపోవడం చూసిన చైర్మన్ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కమీషనర్ కు ఆదేశించారు. పిల్లలకు,పెద్దలకు అహల్లాద వాతవరణం కనిపించాలని,పిల్లలు ఇంటిని మరచిపోయేలా ట్యాంక్ బండ్ తీర్చిదిద్దాలని చైర్మన్ ఆధికారులకు తేలిపారు. ఈ కార్యక్రమం లో పర్యాటక శాఖ అధికారి విద్యాసాగర్,ఆర్డీవో వేణుమాధవ్,ఇరిగేషన్,మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి



**చండూరు జూన్ 26(ప్రజా జ్యోతి)** వాయు, శబ్ద కాలుష్యాలను నివారించే దిశగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పాటుపడాలని చండూరు మున్సిపాలిటీ పరిధి (లకినేనిగూడెం) లో గల శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు కోరారు. గురువారం ఆలయ ప్రాంగణంలో దేవాలయ కమిటీ సభ్యులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, సామాజిక బాధ్యతగా మొక్కలను నాటారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు మానవాళి మునుగడకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామ యాదవ రెడ్డి, కళ్ళెం సురేందర్ రెడ్డి,పాశం నర్సిరెడ్డి, కళ్ళెం సైదులు రెడ్డి, చొప్పరి నరసింహ (ఎల్ఐసి), కారింగు రాజు, హైదరాబాద్ వాసులు బాచుపల్లి కిషన్ రావు, సురుగంటి బుచ్చిరెడ్డి, దేవాలయ పూజారి పున్న వేణు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు కోటేశ్వరులుగా మారాలి

**మహిళలు నైపుణం పెంపోదించుకోవాలి**

**వేల కిలోమీటర్ల ప్రయాణం ఒక్క అడుగుతోనే ప్రారంభం**

**త్వరలో మహిళలకి పెట్రోల్ బంక్ లు**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 26(ప్రజాజ్యోతి):మహిళలు కోటేశ్వరులుగా మారాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాక్షించారు.గురువారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో అలీప్(అసోసియేషన్ ఆఫ్ లేడి ఎంటర్ ప్రైన్యూర్ ఆఫ్ ఇండియా),గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) మహిళలకి నిర్వహించిన శిక్షణ తరగతులులో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ర్యాంప్ (రైసింగ్ అండ్ ఆక్సిలీరేటింగ్ ఎమ్ ఎస్ ఎమ్ ఈ పెర్ఫార్మన్స్) అనేది ప్రపంచ నిధులతో ఎమ్ ఎస్ ఎమ్ ఈ ను బలోపేతం చేసే పథకం.ర్యాంప్ పథకంలో భాగంగా స్వయం సహాయక బృందాలును ఎమ్ ఎస్ ఎమ్ ఈ పరిధిలోకి తెచ్చి వారి అభ్యున్నతి సాధించాలనే సంకల్పం తో పని చేస్తుంది అని,దీనిలో భాగంగా మహిళలను వ్యాపారవేత్తలాగా మారెందుకు 15 రోజుల పరిశ్రమ నిర్వహణ, వ్యాపార ఉత్పత్తుల మార్కెటింగ్ మెలుకువలు, నైపుణ్యభివృద్ధి కొరకూ శిక్షణ ఇవ్వటం జరుగుతుందని శిక్షణ అనంతరం ఎస్ హెచ్ జి మహిళల కోసం సొంతంగా వ్యాపారం చేయుటకి అవసరమైన సహాయం చేస్తుందని తెలిపారు.మహిళలకి బ్యాంక్ లింకేజి ల ద్వారా జిల్లాలో 700 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం చేయటం జరిగిందని దీని ద్వారా మహిళలు కిరణ్,ఫ్యాన్సీ, చీరల దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకి యూనిఫామ్ లు మహిళా సంఘాల ద్వారానే కుట్టించటం జరుగుతుందని, ప్రభుత్వం త్వరలోనే సోలార్ ప్లాంట్స్, గోదాం లు, పెట్రోల్ బంక్ లు మహిళలలచే ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వేల కిలోమీటర్ల ప్రయాణం ఒక్క అడుగుతోనే ప్రారంభం అవుతుంది అని అలాగే సమాలోచనలు ఉన్న మహిళలు అందరు కలిసి ప్రణాళిక బద్దంగా వ్యాపారం చేసి మార్కెటింగ్ లో మెలుకువలు తెలుసుకొని ఆకర్షణియంగా ప్యాకింగ్ చేస్తూ మారుతున్న సమాజం కి అనుగుణంగా నైపుణ్యాన్ని నేర్చుకోన్ని డిమాండ్ ఉన్న వాటిలో వ్యాపారం చేసి ఉన్నత స్థాయి కి చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో అలీప్ సెక్రటరీ పద్మజ కృపాకర్, డి ఆర్ డి ఏ పిడి వివి అప్పారావు, ఏపిడి సురేష్, లక్ష్మీనారాయణ, డి బి యమ్ లు,ఏ పి యమ్ లు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మరోమారు బెల్ట్ షాపుల పై స్పెషల్ డ్రైవ్



**దొంగచాటుగా నిర్వహించే బెల్ట్ షాపులపై ఉక్కుపాదం**

**మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**చండూరు జూన్ 26(ప్రజా జ్యోతి)** గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించొద్దని రాష్ట్రం లో తొలిసారిగా మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని బెల్ట్ షాపుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అయినా గ్రామాలలో అక్కడక్కడా దొంగచాటుగా బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీసులకు మరోమారు సూచించారు. రాజ్ గోపాల్ రెడ్డి మరోమారు గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఉక్కుపాదం మోపాలన్నారు.గ్రామాలలో నెలకొన్న సమస్యలు తెలుసుకోడానికి ఇటీవల పలివెల గ్రామంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పర్యటించిన సందర్భంలో పలువురు మహిళలు గ్రామంలో దొంగచాటుగా బెల్ట్ షాపులు నిర్వహిస్తు మద్యం అమ్ముతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాలలో దొంగచాటుగా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారని మీ దృష్టికి వస్తే వెంటనే సమాచారం ఇవ్వండని బెల్ట్ షాపులు నిర్వహించే వాళ్ళపైన కఠిన చర్యలు తీసుకుంటామని మాట ఇచ్చారు.గురువారం రోజు మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా మరో మారు బెల్ట్ షాపుల నిర్వహణపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని నిర్ణయించారు. మొదటగా మునుగోడు మండలంలోని గ్రామాల్లో ఎంతమంది దొంగచాటుగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారో జాబితా సిద్ధం చేయాలని పోలీసులను ఆదేశించారు.మద్యం ఎక్కువగా తీసుకోవడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ముఖ్యంగా యువత చెడు వైపు వెళ్లడానికి మద్యం కారణమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మునుగోడు నియోజకవర్గంలో యువత చెడు వ్యసనాలకు పాల్పడకుండా ఉండడానికే బెల్ట్ షాపుల నిర్మూల, గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలన ను కఠినంగా చేపడుతున్నామని అన్నారు. బెల్ట్ షాపులు నిర్మూలించిన తర్వాత గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొందని ఆ వాతావరణాన్ని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లడానికి అనునిత్యం ప్రయత్నం చేస్తూనే ఉంటామన్నారు.

## కులవృత్తుల సంక్షేమం కోసం ఉద్యమించాలి

**వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బంఢ శ్రీశైలం**



**చండూరు జూన్ 26(ప్రజా జ్యోతి)** వృత్తిరక్షణ,వృత్తి సంక్షేమం కోసం ఉద్యమించాలని వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బంఢ శ్రీశైలం అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో వృత్తి సంఘాల ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. సేఫ్టీ కిట్లు, పింఛన్లు, పెండింగ్ ఎక్స్గ్రేషియా వెంటనే ఇవ్వాలని ఆయన అన్నారు. గొర్రెల మేకల పెంపకదారులకి పెండింగ్ లో ఉన్న గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలని, గొర్రెలకు సంచార వైద్య బృందాల ద్వారా వైద్యం అందించాలని ఆయన అన్నారు. కుమ్మరి వృత్తిదారులకు వృత్తి సంక్షేమం కోసం, వృత్తి రక్షణ కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వృత్తిదారులందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రజక వృత్తిదారులకు ప్రభుత్వం ఇస్తానన్న హామీలు అమలు చేయలేదని ఆయన అన్నారు. వడ్డెర వృత్తిదారులకు సివిల్ కాంట్రాక్ట్ పనులు వృత్తిరీత్య వారికి కేటాయించాలని, వడ్డెర ఫెడరేషన్ ఏర్పాటు చేసి శరతుల్లేకుండా ప్రభుత్వం టెండర్ లో భాగస్వాములుగా చేయాలని ఆయన అన్నారు. అన్ని రకాల వృత్తులకి ఫెడరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి ఏర్పాటు చేసి విధి విధానాలు రూపొందించి వృత్తిదారులకి 2000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, సంఘం నాయకులు జెర్రిపోతుల ధనంజయ, మొగుదాల వెంకటేశం, వృత్తిదారుల సంఘం మునుగోడు నియోజకవర్గం ఉపాధ్యక్షులు సల్వోదు రామలింగా చారి, కుమ్మరి వృత్తిదారుల సంఘం నాయకులు చిట్టిమల్ల లింగయ్య,వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు వరికుప్పల ముత్యాలు, గొర్రెల మేకల పెంపకదారుల సంఘం నాయకులుఈరటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాయి గూడెం పాల సంఘం చైర్మన్ గా ఊదరి రాములు

**సంఘం చైర్మన్ గా రాములు**

**ఆలేరు, జూన్ 26(ప్రజా జ్యోతి):** ఆలేరు మండలంలోని సాయి గూడెం పాల సంఘం నూతన కమిటీ ఎన్నికలు గురువారం జరిగాయి. పాల సంఘం ఛైర్మన్ గా ఊదరి రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం డైరెక్టర్లుగా కొండ చంద్రారెడ్డి, గంగాధర్ రాజు ఎంపికయ్యారు. ఎన్నికల ప్రక్రియకు ఎన్నికల అధికారి భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కొమ్మిడి లక్ష్మారెడ్డి, బీజని బాలరాజ్, బీజని సత్తయ్య, భేతి వెంకట్ రెడ్డి, బొడ్డు అయిలయ్య, బేతి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర వ్యవసాయ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి

బనకచర్ల సమస్యపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరగకుండా చూడాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 26(ప్రజాజ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం వానకాల సీజన్ లో రైతాంగాన్ని ఆదుకునేందుకు సమగ్ర వ్యవసాయ ప్రణాళికలను ప్రకటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్నందున ప్రభుత్వం తక్షణమే సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.ప్రతి రాష్ట్రం ప్రణాళికలు రూపొందించుకొని ఏ భూమిలో ఏ పంట పండుతుందో ప్రజలకు ఎంత పంట అవసరమో అంచనా వేసి వాటికి కావాల్సిన ఎరువులు,విత్తనాలు,పురుగుల మందులు,బ్యాంకు రుణాలు రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరం కల్తీ విత్తనాలు,పురుగుల మందుల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే నకిలీ పురుగుల మందులు,విత్తనాలు లేకుండా చూడాలన్నారు.బనకచర్ల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.అన్ని కాకుండా చూడాలన్నారు.బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడంతో రైతాంగం ప్రతి సంవత్సరం వడ్డీ వ్యాపారస్తుల దగ్గర డబ్బులు తెచ్చుకొని వ్యవసాయానికి పెట్టుబడి పెడితే సక్రమంగా పంట పండగ పోవడంతో ఆత్మహత్యలకు రైతాంగం పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్నారు.రాజకీయ జోక్యం లేకుండా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.ప్రజల యొక్క ఆదాయం మొత్తం విద్య, వైద్యం, మద్యానికి ఖర్చు అవుతుందన్నారు.దీనితో రోజురోజుకు కొనుగోలు శక్తి తగ్గిపోతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మద్యాన్ని ఆదాయ వనరులుగా చూస్తున్నారని అన్నారు.అధిక ధరలను నియంత్రించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ప్రయోజనాల కంటే కార్పొరేట్ శక్తుల లాభాల కోసం స్వప్రయోజనాల కోసం చూస్తుందని విమర్శించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు తప్ప ప్రజా సమస్యలపై చొరవ చూపడం లేదన్నారు.దేశంలో నిరుద్యోగం, అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు, మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల సంతకాలు ఫోర్జరీ..

సంస్థాన్ నారాయణపురం మండలంలో మీసేవ, నెట్ సెంటర్ నిర్వాహకుల దందా

మెడికల్ ఆఫీసర్ ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన ఫోర్జరీ దందా

తాసిల్దార్ ఆఫీసులో విచారణ చేపట్టిన ఆర్డీవో శేఖర్ రెడ్డి

ఆర్డీవో విచారణలో అధికారుల సంతకాలు ఫోర్జరీ జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణ

పోలీసులకు ఫిర్యాదు చేస్తాం పూర్తి విచారణ చేయిస్తా - ఆర్డీవో




**సంస్థాన్ నారాయణపురం, జూన్ 26, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండలంలో అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి డబ్బులు దండుకునే దందా జోరుగా సాగుతున్నది. కల్యాణ లక్ష్మి, డెత్, బర్త్ సర్టిఫికెట్ వంటి పలు సర్టిఫికెట్ల దందా జోరుగా సాగుతున్నది. మీసేవ నెట్ సెంటర్ నిర్వాహకులు ఈ దందాలో నిమగ్నమైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. కల్యాణ లక్ష్మి ఇతర సర్టిఫికెట్ల కోసం వచ్చిన వారి నుంచి అన్ని తామే చేసి పెడతామని వేల రూపాయలను దండుకుంటున్నట్లుగా ఆరోపణలు వచ్చాయి. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రవీనా ఫిర్యాదుతో నెట్ సెంటర్, మీసేవ నిర్వాహకుల ఈ ఫోర్జరీ సంతకాల కథ బయటికి పొక్కింది. విషయం తెలుసుకున్న చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి గురువారం సంస్థాన్ నారాయణపురం మండల తాహసిల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఇందులో కల్యాణ లక్ష్మి దరఖాస్తులను జనన మరణ దరఖాస్తులను పరిశీలించారు. సుమారు 15 వరకు ఉన్న దరఖాస్తులలో అధికారుల సంతకాలు ఫోర్జరీ జరిగినట్లుగా ప్రాథమికంగా నిర్ధారణ చేశారు. పూర్తి విచారణ చేయడానికి సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయనున్నట్లుగా ఆర్డీవో శేఖర్ రెడ్డి ప్రకటించారు. విచారణ అనంతరం దోషులపై కేసులు నమోదు చేస్తారని తెలిపారు.

## డ్రగ్స్ మహమ్మారి మత్తు లో పడి యువత జీవితం నాశనం చేసుకోవద్దు: ఎస్సై రమేష్



**మల్లేపల్లి, జూన్ 26 ,ప్రజా జ్యోతి:** మల్లేపల్లి మండల కేంద్రంలో జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మరియు యాంటీ డ్రగ్ వీక్ లో బాగంగా ఈ రోజు మల్లేపల్లి పట్టణంలో మల్లేపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఎస్సై రమేష్ నాయక్ మాట్లాడుతూ డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థులు తల్లిదండ్రులు విద్యావంతులు ప్రజలు ప్రతి ఒక్కరు ప్రధానపాత్ర పోషించాలని మల్లేపల్లి ఎస్సై రమేష్ నాయక్ అన్నారు. మన జీవితం మన చేతుల్లో ఉందని విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణ మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అదేవిధంగా విద్యార్థులు డ్రగ్స్ గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ జాగ్రత్త వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో మల్లేపల్లి సిఐ రాజు,ఎం ఈ ఓ నాగేశ్వరరావు మరియు పోలీస్ శాఖ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు నడుం బిగించాలి

ఎస్ఐ చలికంటి నరేష్



**గరిడేపల్లి,జూన్ 26 ,(ప్రజా జ్యోతి) :**మాదక ద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతుల్లోనే ఉందని,అందుకు విద్యార్థులంతా నడుం బిగించాలని ఎస్ఐ చలికంటి నరేష్ పేర్కొన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేంద్రంలోని కల్మల్ చెర్వు రోడ్డు లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావి తరాలకు మంచి భవిష్యత్ అందించాలన్నారు. ఒక మంచి ఉద్దేశ్యంతో మత్తు పదార్థాల నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. విద్యార్థుల దృష్టి అంతా జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దని శారీరక ఆరోగ్యాన్ని పాడు చేస్తుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ ఎంఈఓ ఛత్రు నాయక్, డాక్టర్ నరేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి, ఏడబ్ల్యుటి ఎస్, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాటి ఇందిరా ఎమర్జెన్సీ, నేటి మోడీ అప్రకటిత ఎమర్జెన్సీకి తేడా లేదు

: ఆర్. జనార్ధన్

కార్యక్రమంలో మాట్లాడుతున్న రాచకొండ జనార్ధన్




**ఆలేరు, జూన్ 26(ప్రజా జ్యోతి):** 1975లో దేశంలో విధించిన ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని, ఇప్పటి బీజేపీ మోడీ ప్రభుత్వం అదే తరహాలో అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తోందని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ వ్యాఖ్యానించారు. గురువారం ఆలేరు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ నాటి ఇందిరా ఎమర్జెన్సీ, నేటి మోడీ అప్రకటిత ఎమర్జెన్సీ: దాని దుష్ఫలితాలు అనే అంశంపై సదస్సు న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సదస్సుకు డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనార్ధన్ మాట్లాడుతూ ఇప్పటి మోడీ పాలన అధికారికంగా ఎమర్జెన్సీ ప్రకటించకపోయినా దాని ప్రభావం ప్రజాస్వామ్యంపై అత్యంత ప్రమాదకరంగా మారింది. మేధావులు, రైతులు, కార్మికులు, ఆదివాసీలు, మావోయిస్టులు లక్ష్యంగా బూటకపు ఎన్‌కౌంటర్లను పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రోత్సాహంతో అటవీ ఖనిజ సంపదను దోచుకుంటున్నదని, రాజ్యాంగాన్ని మార్చి తన ఆరెస్సెస్ భావజాలాన్ని ప్రభుత్వ విధానాలలో నాటేందుకు కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని కూని చేయాలని చూస్తోంది. ప్రజా ఉద్యమాలు తీవ్రతరం కావాల్సిన సమయం ఇది అన్నారు. మోడీ పాలనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బ్యాంకుల లూటీ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, రైతులకు నష్టదాయకమైన చట్టాలు, కార్మిక హక్కుల హరణ, నిరుద్యోగ యువతకు మోసం, నల్లధనంపై చేసిన అసత్య హామీలు, జీఎస్టీ పేరుతో ప్రజలపై మోపిన భారం ఇవన్నీ మోడీ పాలనలో ప్రజలకున్న అసంతృప్తికి నిదర్శనమని విమర్శించారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, వంగాల నర్సింహారెడ్డి, చిరబోయిన కొమురయ్య, కల్లెపు చంద్రయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు వద్దు జీవితం ముద్దు

డ్రగ్స్ ను నిర్మూలిద్దాం... యువతను కాపాడుదాం..

నాంపల్లి ఎస్సై మొగుళ్ల శోభన్ బాబు



నాంపల్లి, జూన్,26(ప్రజా జ్యోతి):భవిష్యత్తు బాగుండాలంటే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నాంపల్లి ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం నాంపల్లి మండల కేంద్రంలో పోలీసు యంత్రాంగం, విద్యార్థులతో కలిసి బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్ల కార్డులతో మాదకద్రవ్యాలు వద్దు - జీవితం ముద్దు ,డ్రగ్స్ ను నిర్మూలిద్దాం... యువతను కాపాడుదాం.. అంటూ నినాదాలు చేసుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వం, పోలీస్ శాఖ మాదకద్రవ్యాలపై చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యావంతులు, ప్రజలు మాతో చేతులు కలపండి అన్నారు. యువత ఒక్కసారి డ్రగ్స్ తీసుకుంటే దానికి బానిసలుగా మారుతారని అన్నారు. దానికి బానిసలుగా మారి జీవితం నాశనం చేసుకోవద్దని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. మద్యం తాగడం, అమ్మడం చట్ట వ్యతిరేకం అన్నారు. మండలంలో ఎక్కడైనా డ్రగ్స్, మద్యం గురించి ఏదైనా సమాచారం అందితే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా మానవహారంగా ఏర్పడి అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థులచే నేను మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండటానికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక జడ్పీహెచ్ఎస్ , గాంధీజీ హైస్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ముడిగే ప్రాంతంలో చెక్ డాం అవసరం అత్యవసరం

: కల్లూరి మల్లేశం

చెక్ డాం నిర్మించే స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు



**ఆలేరు, జూన్ 26(ప్రజా జ్యోతి):** ఆలేరు పట్టణంలోని ముడిగే ప్రాంతంలో చెక్ డాం నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కొలనుపాక రోడ్డులోని ఆలేరు వాగును పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, గత సంవత్సరంలో వాగులో నెలల కొద్ది కాలం పాటు నీరు ప్రవహించినా, వాగులో నిల్వ కాక పోవడం వల్ల రైతులకు సాగునీరు అందలేదు. తాగునీటి సమస్య కూడా ఉత్పన్నమవుతోంది. ప్రవహించే నీరు వృథాగా కిందకు వెళ్లిపోతోంది. ఇది తీవ్రంగా పరిశీలించాల్సిన విషయం అన్నారు. గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం జరుగుతున్నప్పటికీ, ముడిగే ప్రాంతానికి అది ప్రయోజనం చేకూర్చలేదని, స్థానిక రైతుల సమస్యలు పరిష్కారానికి తక్షణ చెక్ డాం నిర్మాణమే పరిష్కారమని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాంతమంతా వ్యవసాయ భూములు కావడంతో అనేక రకాల పంటలు సాగుచేస్తున్న రైతులు నీటి కొరతతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని గుర్తుచేశారు.ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే తక్షణంగా జోక్యం చేసుకొని సంబంధిత అధికారులతో చర్చించి చెక్ డాం నిర్మాణంపై ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి అని కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి అవసరమైతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం.ఎ. ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, నాయకులు మొరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, ఎం.ఎ. మతిన్, బర్ల సిద్దులు, కొరుటూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణపనులు ప్రారంభం



**వలిగొండ జూన్26(ప్రజాజ్యోతి న్యూస్)** మండలంలోని టేకులసోమారంలో గురువారం ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి మంజూరు అయిన 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణపనులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కసుభా శ్రీనివాస్ రావు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చేగూరి బిక్షపతి, మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ గౌడ్, చేగురి మల్లేష్, నారగోని పాండు, చేగోరి యాదయ్య, జిల్లెల మల్లారెడ్డి, చేగురి మోహన్, చేగూరి బాలకృష్ణ,బొల్లెపల్లి వినయ్, ఏసూరి మల్లేష్, ఏసూరి ఐలయ్య, చేగురి అంజి, చేగురి ప్రవీణ్, చేగురి సురేష్, చేగూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల దోపిడిని నియంత్రించాలి

**కోదాడ టౌన్,జూన్ 26 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేటు విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పిడిఎస్యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కామల్ల ఉదయ్, పులి రాఖీ అన్నారు. స్థానిక లాల్ బంగ్లాలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో విద్యా హక్కు చట్టం వచ్చి ఏళ్ళు గడుస్తున్న నిర్దిష్టంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఈ చట్టాన్ని అమలు చేయడంలో వైఫల్యం చెందారని దీనితో పేద, దళిత, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయని వీటి పైన ఉన్నత విద్యా అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వ ఉన్నత అధికారులు కొమ్ముగాస్తున్నారో




అర్థమవుతుందని అన్నారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలలో విచ్చలవిడిగా పాఠ్య పుస్తకాలు, బెల్టు, షూ, వివిధ పేర్లతో తల్లిదండ్రుల వద్ద వేలకు వేలు డబ్బులు దండుకుంటున్నారని అన్నారు. రాజకీయ నాయకులే విద్యాసంస్థలు నెలకొల్పడంతో చర్యలు చేపట్టే నాధుడే లేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాజేష్, మహేష్, రవి, భాను, నరేష్, సుందరయ్య, రాకేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేని పాఠశాలను సీజ్ చేయాలి,

ప్రైవేట్ పాఠశాల లో అధిక ఫీజుల దందాని అరికట్టాలంటూ

సబ్ కలెక్టర్ ఆఫీస్ లో ఎస్ ఎఫ్ ఐ నాయకుల వినతి

మిర్యాలగూడ, జూన్ 26,( ప్రజాజ్యోతి ): అనుమతి లేని పాఠశాలను సీజ్ చేయాలని, ప్రవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దందాను అరికట్టాలంటూ గురువారం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు మూడవత్ జగన్ నాయక్ మాట్లాడుతూమిర్యాలగూడ డివిజన్ పరిధిలో పుట్టగొడుగుల్లా పర్మిషన్ లేని పాఠశాలలు ప్రారంభిం చి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాదిరూపాయలు ఫీజుల పేరుతో గుంజుతున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు తక్షణమే పర్మిషన్ లేని పాఠశాలలపై చర్యలు తీసుకొని, యజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు. పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం తమ ఇష్టానుసారంగా ఆకర్షణీయమైన పదాల పేర్లతో వేలాది రూపాయ లతో పుస్తకాలను అంగట్లో సరుకు లెక్క అమ్ము కుంటున్నా,స్కూల్ యూనిఫామ్ స్కూల్లోనే అమ్ముతున్నవిద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోపోవడం సిగ్గుచేటు అన్నారు.తక్షణమే విద్యార్థుల తల్లిదండ్రుల




నుండి పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులందరికీ పూర్తిస్థాయిలోపాఠ్యపుస్తకాలు అందించాలని, రెండు జతల యూనిఫాం ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బిస్మిల్లా, మోహన్, సర్దార్, రాజు, బన్నీ, సిపాయి పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ పై అవగాహన సదస్సు

ప్రతి పౌరుడు బాధ్యతగా కృషి చేయాలి



**అనంతగిరి, జూన్ 26(ప్రజా జ్యోతి):** ఏమాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలు,విద్యార్థులు కలిసి యుద్ధం చేయాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ మంగా,ఎస్సై నవీన్ కుమార్ అన్నారు.అనంతగిరి మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ స్టేషన్, పాఠశాలల పరిధిలో యువతకు,ప్రజలకు డ్రగ్స్ పై వ్యతిరేక అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులతో ప్రధాన కూడలి వద్ద ర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు డ్రగ్స్, మాదక ద్రవ్యాల కు దూరంగా ఉండాలని అన్నారు.ముఖ్యంగా సమాజంలో మాదకద్రవ్యాల బారిన పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నదని అన్నారు.డ్రగ్స్ వల్ల కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. డ్రగ్స్‌కు, గంజాయికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా జిల్లాప్రజలు డయల్ 112కు సమాచారం ఇవ్వాలన్నారు.డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడే ఐ యామ్ యాంటి డ్రగ్ సోల్జర్ అంటూ ఫొటో పాయింట్‌లో ఫొటో దిగి విద్యార్థులు, యువత, పోలీస్ అధికారులు,సిబ్బంది డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలకు కలిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక హై స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ సలీమా,ప్రైమరీ ప్రిన్సిపాల్ విప్పర్ల రమేష్, అంగన్వాడి టీచర్లు,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గొర్రెల కాపరుల సంఘం నాయకులు

జల్లి నరసింహులు ను అభినందిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్




**ఆలేరు, జూన్ 26(ప్రజా జ్యోతి):** గొర్ల కాపర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు శాసన్సభ కృషి చేస్తానని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం గొర్ల కాపరుల సంఘం నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు జల్లి నర్సింలు లోను ఘనంగా ఆయన సన్మానించారు. సంఘం నేతలు, వారి వర్గానికి సంబంధించిన ప్రధాన సమస్యలు, సమస్యాత్మక విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల్లో అసమర్థతలపై మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్ దృష్టిని ఆకర్షించారు. ఈ సమస్యలపై ఆయన స్పందిస్తూ సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి సహకరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, రాష్ట్ర నాయకులు గుండబోయిన అయోధ్య యాదవ్, మరియు అనేక మంది గొర్రెల కాపరుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ కారును ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం

ప్రమాదంలో మృతి చెందిన ఎస్ఐ కానిస్టేబుల్

హుటాహుటిన ప్రభుత్వ దావాఖానకూ తరలింపు



**కోదాడ టౌన్, జూన్ 26 ( ప్రజా జ్యోతి):** పోలీస్ కారును గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ ఎస్ ఐ కానిస్టేబుల్ మృతి చెందగా మరోకానిస్టేబుల్ కు, కారు డ్రైవర్ కు తీవ్ర గాయాలైన సంఘటన కోదాడ మండల పరిధిలోని దుర్గాపురం జాతీయ రహదారి వద్ద చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం ఎన్ హెచ్ 65 జాతీయ రహదారిపై రాజమండ్రి నుండి హైదరాబాదుకు కేసు విషయంలో వెళుతున్న పోలీస్ ఎర్టిగా కారును లారీ వేనకవైపు నుండి గుర్తుతెలియని బ్లెస్సిన్ కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందారు. కాగా కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యస్వామి, ప్రైవేట్ డ్రైవర్ రమేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే కోదాడ రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను గాయపడ్డ వారిని కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# 255 సర్వే భూమిని పోలీస్ బెటాలియన్ కు కేటాయించాం

గత కలెక్టర్ హయాంలోని బెటాలియనకు సిఫారసు చేశారు
తానేమి చేయలేను
అవసరమైతే కోర్టుకు వెళ్ళండి
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్పష్టీకరణ
అది ఎప్పుడో జరిగిపోయిన నిర్ణయం ఆర్డీవో శేఖర్ రెడ్డి
కొత్తగా భూపట్టాలు ఎలా ఇస్తాం బాధితులతో ఆర్డిఓ

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 26, (ప్రజాజ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని 255 సర్వే లోని 85 ఎకరాల ప్రభుత్వ భూమిని పోలీస్ బెటాలియన్ కు కేటాయిస్తూ ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. గురువారం సంస్థాన్ నారాయణపురం మండల తాహసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులను ఆర్డీవో శేఖర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం వెళ్ళిపోతున్న కలెక్టర్ హనుమంతరావును గిరిజన బాధితులు ఆపి 255 సర్వే నెంబర్ లో తాము సేద్యం చేసుకుంటున్నామని, తమకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని కోరారు. గత కలెక్టర్ ఉన్న సమయంలోనే పోలీస్ బెటాలియన్ కు ఈ భూమిని కేటాయిస్తూ ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు కలెక్టర్ వారికి తెలిపారు. అందులో బెటాలియన్ కు ఇచ్చామని వివరించారు. నాకంటే ముందున్న కలెక్టరే దీనిని నిర్ధారణ చేసి వెళ్లారన్నారు. తమకు ఎలాంటి సమాచారం లేకుండా మా భూమిని పోలీస్ బెటాలియన్ కు ఎలా ఇస్తారని బాధితులు కలెక్టర్ ను ప్రశ్నించారు. ఈ విషయంపై తాను ఏమీ చేయలేనని అవసరమైతే కోర్టుకు వెళ్ళండి అని కలెక్టర్ హనుమంతరావు బాధితులకు వివరిస్తూ వెళ్ళిపోయారు. పొంతన



లేని ఆర్డీవో సమాధానాలు కలెక్టర్ వెళ్లి పోయిన తర్వాత అక్కడే నిలిచిన చౌటుప్పల్ ఆర్ డి ఓ శేఖర్ రెడ్డిని బాధితులు తమకు తెలియకుండా మా భూమిని పోలీస్ బెటాలియన్ కు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. దీనితో ఆర్డీవో శేఖర్ రెడ్డి ఈ భూమిని 2018 లోనే ప్రభుత్వం తీసుకుందని ఒకసారి, మూడేళ్ల క్రితం తీసుకున్నామని మరొకసారి, ప్రస్తుతం పోలీస్ బెటాలియన్ కు కేటాయింపు జరిగిపోయిందని వివరించారు. గత సాధారణ ఎన్నికలకు ముందు వరకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భూ బాధితుల వెన్నంటే ఉన్నాడని సర్వేలు నిర్వహించి కొందరికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పించాడని ఆర్డిఓకు వివరించారు. అప్పటి ప్రభుత్వమే భూమి తీసుకుంటే పట్టాదారు పాసుపుస్తకాలు ఎందుకు ఇస్తుందని గిరిజన బాధితులు ఆర్డీవోను నిలదీశారు. దీనితో ఆర్డీవో శేఖర్ రెడ్డి బాధితులకు పొంతన లేని సమాధానాలు ఇచ్చి, బెటాలియన్ కు ఆ భూమిని కేటాయించామని చివరకు వివరించి వెళ్లిపోయారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేద ప్రజలపై భారం పడొద్దు

అధికారులు, సిమెంటు, కంకర యాజమాన్యంతో మాట్లాడిన ఎమ్మెల్యే

**చండూరు/మునుగోడు జూన్ 26(ప్రజా జ్యోతి)** గ్రామాలకు దగ్గరగా ఉన్న వాగుల నుండి ఉచితంగా ఇసుక తీసుకునే విధంగా అనుమతులు ఇవ్వాలని అధికారులకు ఫోను ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేద ప్రజలకి ఆర్థిక భారం పడకుండా చూడాలని క్రషర్ యజమానులను కోరిన. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గురువారం మునుగోడు లోని క్యాంపు కార్యాలయం లో మునుగోడు మండలానికి చెందిన పలు గ్రామాల కు చెందిన ఇందిరమ్మ ఇల్లులు మంజూరైన లబ్ధిదారులు కలిసి స్థానికంగా వున్న వాగుల నుండే ఉచితంగా ఇసుకను తీసుకునే విధంగా అనుమతులు ఇప్పించాలని ఎమ్మెల్యే ని కోరారు.వెంటనే మైనింగ్ అధికారులు, కలెక్టర్ తో మాట్లాడి అనుమతులు ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే చెప్పిన విధంగానే అనుమతులు ఇస్తామని అధికారులు ఫోన్ లో తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమయ్యే కంకర (కాంక్రీట్ లో ఉపయోగించే చిన్న సైజు కోరారు..మానవత దృక్పథంతో ఈ పని చేయండని ఎమ్మెల్యే కోరిన వెను వెంటనే క్రషర్ యజమానులు కూడా తమవంతుగా ధరలు తగ్గిస్తామని చెప్పారు. మరో వైపు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న



సిమెంట్ పరిశ్రమల యజమానులతో కూడా మాట్లాడి ఇందిరమ్మ ఇల్లులు నిర్మించుకునే పేదవారికి తక్కువ ధరకు సిమెంటు లభించేలా ప్రయత్నిస్తాన ని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.గత పది సంవత్సరాలుగా పేదవారు సొంతింటి కలకు దూరంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేశామని ఆ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం వైపు నుండి వచ్చే నిధులతోపాటు, పేద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ఉచితంగా ఇసుక ఇవ్వడంతో పాటు, నిర్మాణానికి అవసరమయ్యే మెటీరియల్ కాస్ట్ తగ్గించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు.

# డ్రగ్స్ రహిత భూదాన్ పోచంపల్లిగా తీర్చిదిద్దాలి

- ఎస్ఐ భాస్కర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 26 (ప్రజా జ్యోతి)** భూదాన్ పోచంపల్లి మండలంను డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దాలనీ ఎస్ఐ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో యువతరం మహిళలు విద్యార్థులచే అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు,



అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మండలంలో డ్రగ్స్ రవాణా విక్రయం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది విద్యార్థులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**హాలియా,26(ప్రజా జ్యోతి) :** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వీర్ల గడ్డ తండా గ్రామంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడంతోపాటు ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం డబల్ బెడ్రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేసిందని విమర్శించారు.ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి,పోశం శ్రీనివాస్ గౌడ్,నకిరేకంటి సైదులు మాదిగ,పేరూరు మాజీ సర్పంచ్ బాలు నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగేంద్ర నాయక్,రాము నాయక్,దేపావత్ లక్ష్మి రవి నాయక్,మంగ్య,క్షత్రియ,రాజశేఖర్, నాగు నాయక్,భీమా నాయక్, కృష్ణా నాయక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత మండలం గా తీర్చిదిద్దాలి

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్ఐ కస్తాల గోపికృష్ణ



**పెన్ పహాడ్ మండలం జూన్ 26 (ప్రజా జ్యోతి):.** డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దాలనీ ఎస్సై కస్తాల గోపికృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు, అవగాహన కల్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల సమీప దుకాణాలపై నిఘా పెట్టాలని, డ్రగ్స్ రవాణా, విక్రయం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉపేందర్, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ మండల కమ్యూనిటీ మొబిలైజర్ వగ్గు సోమన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న, ఏ ఎస్ఐ రాములు, పిడి కీత రవికుమార్, ఉపాధ్యాయులు ఆనంద భాస్కర్ ,పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రాములు సిబ్బంది మహేష్, వంశీధర్ రెడ్డి , సైదులు, నరేష్ రెడ్డి శశికాంత్ రెడ్డి, మహేష్, అంగన్ వాడి కార్యకర్త వి. ఊర్మిళ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# భూభారతిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమేపరిష్కరించాలి

రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు ఆగస్టు 14 లోగా పరిష్కరించాలి

రెవెన్యూ కలెక్టర్ జె. శ్రీనివాస్




**నల్గొండ జూన్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ అధికారుల సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ రెవిన్యూ కి సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ముందుగా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ భూభారతి దరఖాస్తులను సమీక్షిస్తూ ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారిగా పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులపై సమీక్షించడం జరుగుతుందని, ఆర్డీవోలు ఆయా మండలాల వారిగా సమీక్ష నిర్వహించి వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. దరఖాస్తులు ఎక్కువగా ఉన్న మండలాల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, భౌతిక ఫైళ్ళకు సంబంధించిన వాటిని వెంటనే అదనపు కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 45313 దరఖాస్తులు రావడం జరిగిందని, వీటన్నింటిని ఆగస్టు 14 లోపు పరిష్కరించాలని, ముందుగా ఈ దరఖాస్తులన్నింటిని డేటా ఎంట్రీ పూర్తి చేయాలని చెప్పారు. అర్హత ఉన్న వాటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి దరఖాస్తుదారకు నోటీసును జారీచేసి విచారణ నిర్వహించిన అనంతరం వారం రోజుల సమయం ఇచ్చి ఆ తర్వాత పరిష్కరించాలని, వివరాలన్నింటిని ఎప్పటికప్పుడు నోటీస్ బోర్డ్ లో అతికించాలని చెప్పారు. మండలాల వారిగా ఇద్దరు సభ్యులతో ఉన్న కమిటీలను ఇదివరకే ఏర్పాటు చేయడం జరిగిందని ,ఈ కమిటీలను చురుకుగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 45,313 దరఖాస్తులలో 15000 దరఖాస్తులు మిస్సింగ్ సర్వే నంబర్లకు సంబంధించి ఉన్నాయని, వీటి పరిష్కారం కోసం తక్షణమే మండలానికి మూడు బృందాలను ఏర్పాటు చేయాలని, తహసిల్దార్, సర్వేయర్ ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ లతో కూడిన ఈ మూడు బృందాలు సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో పనిచేసేలా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆర్డీవోలు అర్హత ఉన్న దరఖాస్తుల వివరాలు మాత్రమే భూభారతిలో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వనమహోత్సవం ,రేషన్ కార్డులు, తదితర అంశాలపై సమీక్షించగా, ప్రతి నెల చౌక ధర దుకాణదారులతో నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి, తహసిల్దారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# చైన్ స్నాచింగ్ కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

రెండు లక్షల విలువ గల రెండు తులాల బంగారు ముద్ద, సెల్ ఫోన్ మరియు స్కూటీ స్వాధీనం

రూరల్ ఎస్సై ని మరియు సిబ్బందిని అభినందించిన ఎస్పీ



**నల్గొండ రూరల్ జూన్ 26 (ప్రజా జ్యోతి)** నల్గొండ మండలంలోని అప్పాజీపేట గ్రామానికి చెందిన మేడిపల్లి పార్వతమ్మ అనే వృద్ధురాలి మెడలో నుండి గుర్తు తెలియని మగ వ్యక్తి బంగారు నాను (చైన్) ని బలవంతంగా లాక్కొని వెళ్ళినాడు అని నల్లగొండ రూరల్ పోలీసు స్టేషన్ లో, బాధితురాలి మనవడు అయిన నామ రాజు తండ్రి చంద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. నల్గొండ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, నల్గొండ టు టౌన్ సి ఐ రాఘవ రావు ల సూచనలతో నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు ,వారి సిబ్బంది కానిస్టేబుల్ లు తిరుమలేష్, జానకి రాములు నేరస్థలము . అప్పాజీపేట గ్రామం లో ఉన్న సిసి కెమరాల ఆధారంగా, స్కూటీ నెంబర్ను గుర్తించి అనుమానాస్పదముగా వెల్లడము గుర్తించి, ఆ తరువాత పోలీస్ శాఖ కి అందుబాటులో ఉన్న అప్లికేషన్ ల ద్వారా స్కూటి వివరాలు సేకరించినారు. ఆసమయంలో పైన తెలిపిన నిందితులను వారి ఇంటి వద్ద పట్టుబడి చేసి విచారించగ నేరస్తులు తాము చేసిన నేరమును ఒప్పుకొని వివరాలు పోలీసులకు తెలియజేశారు. అప్పాజీపేట గ్రామ శివారుకు తమ స్కూటీ పై వెళ్లి చింత చిగురు తెంపుతున్న బాధితురాలితో మాటలు కలిపి ఆమె మెడలో ఉన్న బంగారు చైన్ (నాను) లాక్కొని రోడ్ పైకి వచ్చి భార్య భర్త ఇద్దరు కలిసి స్కూటి పై పారిపోయి తమ ఇంటి వద్ద అట్టి బంగారు చైన్ ను ముద్దగా చేసి ఇంట్లో దాచిపెట్టుకొని ఉండగా పోలీసులు స్కూటి నెంబర్ ఆధారంగా సిసి కెమెరాల ద్వారా కేసును చేదించి వారి వద్ద నుండి రెండు తులాల బంగారు ముద్ద, సెల్ ఫోన్ మరియు దొంగతనం చేయుటకు ఉపయోగించిన యాక్టివ స్కూటి ని పోలీస్ లు స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి కేసును త్వరితగతిన ఛేదించిన నల్గొండ రూరల్ ఎస్ఐ సైదా బాబును వారి సిబ్బంది కానిస్టేబుల్ లు తిరుమలేష్, జానకి రాములు, బాలకోటి మరియు యాదయ్యలను మరియు కేసును పర్యవేక్షించిన నల్గొండ టూటౌన్ సిఐ రాఘవ రావును, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి అభినందించారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



**వలిగొండ జూన్26(ప్రజాజ్యోతి న్యూస్ :** విత్తన, ఎరువుల దుకాణా యజమానులు నకిలీ విక్రయిస్తే కఠిన చర్యలు ( పిడి యాక్ట్ ) నమోదు చేస్తామని వ్యవసాయ అధికారిని ఏ డి ఏ నీలిమ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని వివిధ ఎరువులు, విత్తనాల దుకాణాలపై జిల్లా ప్రత్యేక స్క్వాడ్ తో వారు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు మాట్లాడుతూ దుకాణాల యజమానులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే రైతులకు సరైన దిగుబడి రాక నష్టపోతారని, ప్రభుత్వ ఆమోదం పొందిన నాణ్యమైన విత్తనాలు విక్రాయించాలని యజమానులకు సూచించారు. రైతులు ప్రభుత్వం అందజేసిన లైసెన్స్ ఉన్న దుకాణాల్లో విత్తనాలు ఖరీదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి అంజనీదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత

-మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



**హుజూర్ నగర్ జూన్ 26 (ప్రజా జ్యోతి)** పారిశుద్ధ్య కార్మికుల మెరుగైన ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం పురపాలక సంఘం వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా టౌన్ హాల్ నందు మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బందికి లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులచే హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ సమాజంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్వహించడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమైందని వారి ఆరోగ్యం పట్ల మున్సిపల్ శాఖ తీసుకుంటున్నటువంటి చర్యలు హర్షించదగినవని అన్నారు.96 మంది మున్సిపల్ సిబ్బంది కి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్ పరీక్షల తో పాటు 45 మందికి థైరాయిడ్, కిడ్నీ మరియు కొలెస్ట్రాల్ ఇతర పరీక్షల నిమిత్తం సూర్యాపేట టీ హబ్ కు పంపినట్లు తెలిపారు. హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని దోమల నివారణ, డ్రై డే కార్యక్రమాల్లో అనుక్షణం సహకరిస్తున్న లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ యశ్వంత్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, సిహెచ్ఓ పద్మ, సుమిత్ర,పిహెచ్ఎన్ఓ నూర్జహాన్ బేగం, నర్సింగ్ ఆఫీసర్లు రత్న మేరీ, శివకుమార్ ఎల్టి రమేష్, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాసు, విజయ శ్రీ, ప్రశాంతి, వరలక్ష్మి ఆశా కార్యకర్తలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీటిని విడుదల చేసి రైతులకు సాగునీరు అందించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్




**భూదాన్ పోచంపల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి)** మండలంలోని పిల్లాయిపల్లి కాలువలోకి వెంటనే నీటిని విడుదల చేసి రైతులకు సాగునీరు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణంలోని సిపిఎం మండల కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యులు పత్తి భిక్షపతి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ భూదాన్ పోచంపల్లి, చౌటుప్పల్, చిట్యాల మండలంలోని రైతాంగానికి కీలకంగా సాగుకు ఉపయోగపడుతున్న పిలాయిపల్లి కాలువ మరమ్మతులు వెడల్పు, లోతు కోసం నీటిని బంద్ చేసి నెల రోజులలో పూర్తి చేసి సాగు నీటిని విడుదల చేసి ఇస్తామని చెప్పి ఇస్తామని మాట తప్పారని, మరోసారి ఈనెల 24న అందిస్తామని చెప్పిన అధికారులు ఎందుకు నీటిని విడుదల చేయడం లేదని ప్రశ్నించారు..? ఇప్పటికే రైతులు అనేకమంది నార్లు పోసుకొని నీటి కోసం ఎదురుచూస్తున్నారని, నారు ముదిరిపోయే ప్రమాదం ఉంది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరోసారి ప్రకటించిన విధంగా ఒకటవ తేదీన తక్షణం నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతాంగాన్ని సమీకరించి ఆందోళన చేపడుతామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, నెల్లికంటి జంగయ్య, కలుకూరి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

శివన్న గూడెం ప్రాజెక్టుకు లిఫ్ట్ అమర్చాలి
సంస్థాన్ నారాయణపురం మండలానికి కృష్ణా సాగు జలాలు అందించాలి
సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ డిమాండ్




**సంస్థాన్ నారాయణపురం,** జూన్ 26, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గం లోని పెండింగ్ ప్రాజెక్ట్ అయిన శివన్న గూడెం, డిండి ఎత్తిపోతల, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ని పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం దొంతగోని పెద్దులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎండీ జహంగీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తానని ప్రజలకు హామీని ఇచ్చింది అన్నారు. ఇప్పటివరకు ఆ ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా పనులు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. వెంటనే నిధులు కేటాయించి పనులు జరిపించాలని డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండలానికి సాగు జలాలు రావాలంటే శివన్న గూడెం ప్రాజెక్టుకు లిఫ్ట్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, పరిశ్రమలు ఏర్పాటు చేయడం లేదని అందుకే నిరుద్యోగులు పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారన్నారు. సాగు జలాల కోసం గత 50 సంవత్సరాలుగా కమ్యూనిస్టులు అనేక రూపాలలో ధర్నాలు పోరాటాలు నిరసనలు వ్యక్తం చేస్తూనే ఉన్నారని తెలిపారు. గ్రామపంచాయతీలలో నిధులు లేక అభివృద్ధి పనులన్నీ ఆగిపోయాయని ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జహంగీర్ అన్నారు. వెంటనే నిధులు కేటాయించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామాలకు వచ్చే సంక్షేమ పథకాలను గ్రామసభల ద్వారానే ఎంపిక చేసి అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు గుంటోజు శ్రీనివాసాచారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, నాయకులు సుర్కంటి శ్రీనివాసరెడ్డి, పిట్ట రాములు, చింతకాయల నరసింహ, జనిగల నరసింహ, రాచకొండ కృష్ణ, కుకుడాల మంగమ్మ, కట్టాల బిక్ష ం, సురభి కృష్ణమూర్తి , శివశెట్టి ఎలాయ్య, కేశిరెడ్డి జయమ్మ, చాడ నరసింహ, సుదర్శన చారి, ఉడుత గాలయ్య, దొంతగోని శంకరయ్య, సుక్క స్వామి, చిలువేరు గాలయ్య, గుండు నరసింహ, బొమ్మగాని శంకరయ్య, కేశిరెడ్డి యాదవ రెడ్డి, రాచకొండ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత బట్టలనే,శాలువాలను వాడండి

చేనేత శాలువాలు మాత్రమే వాడాలని
మునుగోడు నియోజకవర్గ నాయకులు, ప్రజలకు
పిలుపునిచ్చిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**చండూరు/ మునుగోడు జూన్ 26( ప్రజా జ్యోతి)** తనను కలవడానికి వచ్చే వాళ్ళు , తనకు శాలువాలు కప్పాలనుకునే వాళ్ళు సిల్క్ శాలువాలు తీసుకురాకుండా చేనేత శాలువాలతో రావాలని మునుగోడు నియోజకవర్గ నాయకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. మునుగోడు నియోజకవర్గం లో నేతన్నలు తయారుచేసే చేనేత శాలువాలను మాత్రమే తీసుకురావాలని అన్నారు.. మునుగోడు నియోజకవర్గం లో ఎంతోమంది నేతన్నలు నేత పని పై ఆధారపడి జీవిస్తున్నారని, నేతన్నలు నేసే శాలువాలు తీసుకోవడం వల్ల వారికి ఉపాధి కల్పించిన వాళ్లమవుతామని అన్నారు... ఈరోజు నుండి తన దగ్గరికి వచ్చే ప్రతి ఒక్కరు కూడా మునుగోడు నియోజకవర్గ చేనేత కుటుంబాలు నేసే శాలువాలు మాత్రమే తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను




**హుజూర్ నగర్ జూన్ 26 (ప్రజా జ్యోతి)** జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్మికులతో కలిసి శానిటైజర్ ఇన్స్పెక్టర్ అశోక్ కి వినతిపత్రం ఇచ్చిన అనంతరం శీలం శ్రీను మాట్లాడుతూ దేశంలో కార్మిక వ్యతిరేక పాలన కొనసాగుతుందని మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపైన జులై 9న దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కార్మికులు రోడ్లెక్కి నిరసన తెలియజేయాలని చిన్న పెద్ద పరిశ్రమలలో అన్ని పనులను బంద్ చేసి నిరసన తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులకు పని భద్రత లేకుండా సమయపాలన 12:00 గంటలకు పెంచుతూ కార్మిక చట్టాలను సవరణ పేరుతో నాలుగు కోడలు విభజించి కార్మికుల తీవ్ర అన్యాయం చేస్తున్నారు యూనియన్ పెట్టుకునే హక్కును తీసివేస్తూ యాజమాన్యం ఇచ్చిందే తీసుకోవాలి తప్ప అడిగే హక్కు లేకుండా చేస్తూ దుర్మార్గమైన ఆలోచన చేసిందన్నారు. కార్మికులంతా ఐక్యంగా కలసి సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో చింతకాయల మల్లయ్య పంగ.ఎంకటి మున్సిపాలిటీ కార్మికులు మెరిగ.దుర్గారావు కష్టాల సైదులు అమరారపు సైదులు కర్నే రాంబాయి గోపాల్ దాస్ వీరబాబు మీసాల కుమారి దేవకరణ గారిని రాములు సోమపంగు చంద్రకళ పోనుగుపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు కు దూరంగా ఉండాలి.

సిఐ రఘువీర్ రెడ్డి



**నాగారం జూన్ 26 ప్రజా జ్యోతి.** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని నాగారం సర్కిల్ సిఐ రఘువీర్ రెడ్డి అని అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనలో ర్యాలీ నిర్వహించి మానవహారంతో ప్రతిజ్ఞ చేసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు మండల పరిధిలో అన్ని గ్రామాలలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. యువత విద్యార్థులు బాలలు రేపటి దేశ భవిష్యత్తు అని మీలాంటి యువత మాదకద్రవ్యాల బారిన పడి భవిష్యత్తుని అంధకారం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల మన యొక్క నాడీ వ్యవస్థ మన ఆధీనంలో ఉండదు అని తద్వారా శక్తి నిర్వీర్యం అవుతుందని ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హరి కిషోర్ ఎంపీడీవో మారయ్య డాక్టర్ నాగరాజు ఎస్సై ఐలయ్య ప్రిన్సిపాల్ చంద్రబాబు పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

# నిధులు రాక నిండా మునిగాం








పనులు పూర్తిచేసిన విడుదల కానీ నిధులు
అధికారుల మాట విన్నాం అప్పుల బారిన పడ్డాం
చేసిన ఎంబీలకు ఫండ్స్ రావు పూర్తియిన పనులకు ఎంబీలు చేయరు
కాళ్లు అరిగేలా తిరిగినా కనికరం చూపించడం లేదు
ఉన్నత అధికారుల ఆదేశాలను బేఖాతరు
మా నిధులు మాకిప్పించండి ఓ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఆవేదన

**గరిడేపల్లి,జూన్ 26,(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లాలో అదొక అతిపెద్ద గ్రామపంచాయతీ రాజకీయంగా రాటు తేలిన గ్రామంగా రాష్ట్ర చరిత్రలో చోటు చేసుకున్న గ్రామపంచాయతీ అలాంటి గ్రామ పంచాయతీకి ఒక మహిళ సర్పంచిగా ఎన్నికై అభివృద్ధి లక్ష్యంగా ఉన్నతాధికారుల ఆదేశాలు ఆశయంగా గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తిచేసి రాష్ట్ర,జిల్లా స్థాయి అవార్డులు పొంది ఆదర్శంగా నిలిచింది.ఆ మహిళా సర్పంచ్ అంతా బాగానే ఉంది అభివృద్ధి చేసింది మంచి పేరు సాధించింది.గ్రామానికి అవార్డులు తెచ్చిపెట్టింది ఇంకేం కావాలి మరోసారి పోటీల్లో నిలబడితే ఆ మహిళ లేదా మహిళ కుటుంబమే ఎన్నికల్లో సర్పంచి పదవిని కైవసం చేసుకుంటుంది అన్న పేరు గ్రామంలో సంపాదించింది కానీ అభివృద్ధి పేరుతో చేసిన పనులు జిల్లా,రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా నమ్మి గ్రామంలో మంజూరైన అన్ని అభివృద్ధి పనులను నిబంధనల మేరకు పూర్తి చేసి నేడు అప్పుల పాలయ్యింది. చేసిన పనులకు నిధులు విడుదల గాక అందరికీ ఆదర్శంగా నిలిచిన ఆ మహిళా సర్పంచి కుటుంబం రోడ్డున పడే పరిస్థితి నెలకొంది ఇది సూర్యాపేట జిల్లాలోని గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామ పంచాయతీలో చోటుచేసుకుంది.తాజా మాజీ సర్పంచిగా ఉన్న జోగు సరోజినీ దేవి తన భర్త ఆశయాలకు అనుగుణంగా తన కుటుంబం సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడి మంచి పేరు తెచ్చుకుంది. దాంతోపాటు అప్పులు కూడా వెంటబెట్టుకుంది ప్రభుత్వం మంజూరు చేసిన పనులన్నీ జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో పూర్తిచేసి 18 నెలలు దాటినప్పటికీ నేటికీ వాటికి సంబంధించిన నిధులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు సదరు మహిళా సర్పంచి జోగు సరోజినీ దేవి గురువారం విలేకరుల ముందు తన పరిస్థితిని వివరించారు. చాలా పనులకు ఎంబీలు చేసినప్పటికీ బిల్లులు విడుదల కాలేదని,మరికొన్ని పనులు పూర్తయిన నెలలు దాటుతున్న ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేసిన కిందిస్థాయి సిబ్బంది మాత్రం ఎంబి లు పూర్తి చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె తెలిపారు.ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులకు కొన్ని నిధులను విడుదల చేసి మరికొన్ని నిధులను విడుదల చేస్తాం మీరు పనులు పూర్తిచేయడని జిల్లా స్థాయి ఉన్నతాధికారులు భరోసా ఇవ్వటంతో నమ్మి అభివృద్ధి పనులన్నీ అప్పులు తీసుకొచ్చి పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు.కానీ బిల్లులు విడుదల కాకపోవడంతో అధికారుల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోవాల్సి వస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.పొనుగోడు గ్రామంలో మంజూరైన అభివృద్ధి పనులలో భాగంగా ఇప్పటికీ పూర్తయిన పనులకు రావలసిన బిల్లులు ఒక కోటి 60 లక్షలు ఉన్నాయని ఆమె తెలిపారు.మంజూరైన పనులకు తప్పనిసరిగా నిధులు విడుదలవుతాయని జిల్లా ఉన్నతాధికారులు హామీ ఇవ్వడంతో అప్పులు తెచ్చి పనులు పూర్తి చేయడం జరిగిందని తీరా ఇప్పుడు బిల్లులు విడుదల కావడం రోజు రోజుకు ఆలస్యం అవుతుండడంతో తన కుటుంబం మొత్తం ఆందోళనతో ఉంటున్నామని తెలిపారు.పాఠశాలలో 15 లక్షలతో టాయిలెట్స్ నిర్మించగా ఎంబిలు పూర్తయిన ప్పటికీ ఇంతవరకు బిల్లులు రాలేదని తెలిపారు.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం పూర్తయినప్పటికీ నిధులు విడుదల కాలేదన్నారు.25 లక్షలతో నిర్మించిన కబరస్థాన్ పూర్తయినప్పటికీ నిధులు విడుదల కాలేదన్నారు.10 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయిందని నిధులు మాత్రం విడుదల కాలేదని తెలిపారు. ఇక గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ఎఫ్ సి,15 వ ఫైనాన్స్,జనరల్ ఫండ్ 50 లక్షలు విడుదల కావాల్సి ఉందన్నారు.60 లక్షలతో ఇంకుడు గుంతలు,గోబర్ గ్యాస్,మురికి కాలువలు నిర్మాణం చేపట్టగా వాటిని పూర్తి చేసినప్పటికీ 30 లక్షల రూపాయలు నిధులు విడుదల చేసి మిగిలిన 30 లక్షల రూపాయలు పనులు పూర్తి చేసిన వెంటనే నిధులు విడుదల చేస్తామని జిల్లా ఉన్నతాధికారులు చెప్పడంతో పనులు పూర్తి చేయడం జరిగిందని ఆయన ఇప్పటివరకు ఆ పనులకు సంబంధించిన 30 లక్షల రూపాయలు నిధులు విడుదల చేయడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ 30 లక్షల పనులు పూర్తయినప్పటికీ వాటికి సంబంధించిన ఎంబీలు నమోదు చేయడంలో కూడా కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని ఈ విషయంపై ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ఎంబీలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆమె తెలిపారు.ఇలా మొత్తం కోటి 60 లక్షల రూపాయలకు సంబంధించిన బిల్లులకు ఎంబీలు అయిన వాటికి ఎంబీలు కాని వాటికి కూడా నిధులు విడుదల కాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన చెందుతున్నామని ఆమె విలేకరుల మందు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి పూర్తిచేసిన పనులకు సంబంధించిన అన్ని బిల్లులను విడుదల చేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## సేవమార్గంలో వివిఆర్ పౌండషన్

నిరుపేద విద్యార్థినిలకు ఆర్థిక సహాయం




**చింతపల్లి జూన్ 26 (ప్రజాజ్యోతి)**దానగుణంలో రారాజుగా పేరు పొందుతున్న వరికుప్పల వెంకట్రాములు మండలంలో స్వచ్ఛందా సేవలు చేస్తూ ముందుకు సాగుతున్నాడు.నిత్యం ఏదో సందర్భాన్ని బట్టి ఆర్థిక సహాయం చేస్తూ మండల ప్రజల మన్నన పొందుతున్నాడు. చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో ఉన్న జల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న ముగ్గురి నిరుపేద విద్యార్థినిలకు వివిఆర్ పౌండషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్రాములు స్కూల్ యూనిఫామ్ కొనుగోలు నిమిత్తం 6000 వేల రూపాయలు అర్థక సహాయం అందచేశారు. అనంతరం అయన మాట్లాడుతూ చింతపల్లి మండలంలోని ఏ ప్రభుత్వ పాఠశాలలోనైనా అర్థంకంగా ఇబ్బంది పడే విద్యార్థులకు వివిఆర్ పౌండషన్ ఎల్లవేళలా అండగ ఉంటుందన్నారు. ఆర్థిక సహాయం ఎందుకున్న విద్యార్థిలతో పాటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వ్యాపార వెత్త వరికుప్పల వెంకట్రాములును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలి

-హాస్పిటల్ సూపరిడెంట్ కు వినతి పత్రం అందజేసిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం




**హుజూర్ నగర్ జూన్ 26 (ప్రజా జ్యోతి)** ఏరియా హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్ ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర మాట్లాడుతూ హుజూర్ నగర్ ఏరియా 100 పడకల హాస్పిటల్ లో పలు శాఖలలో ఎం డి డాక్టర్స్ , డిఎంఓ, ఖాళీలు ఉన్నాయని వాటిని వెంటనే నియమించాలని కోరారు అదే విధంగా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ మిషన్ రేడియాలజిస్ట్ బ్లడ్ స్టోరేజీ యూనిట్ అవసరమని, అధునాతన లాబ్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఏరియా హాస్పిటల్ లోని సమస్యలపై స్పందించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇందిరాల త్రివేణి ,నర్సింగ్ లింగమ్మ, ఇందిరాల ఆదిలక్ష్మి, సొసైటీ డైరెక్టర్ ఇందిరాల లక్ష్మి బండి లక్ష్మి, ఎల్లంశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.